



# సోనియా

'రమ'

నా పేరు రాజీ. మా నాన్నగారు నన్ను రాజా అంటారు అమ్మ ముద్దొచ్చినప్పుడు బుజ్జి కన్నా అంటుంది మా అత్త—మామగారి పోర్షన్లో ఉన్నారులే వాళ్ళకి అసలు నా పేరే తెలియదు. ''ఏపే రేమిటిరా ?'' అని అడుగుతారు చెబితేనా అక్కడితో వూరుకోరు. ''మీ అమ్మ, నాన్నల పేర్లు ఏమిటిరా'' అని మళ్ళీ అడుగుతారు అమ్మకి నాన్నగారికి యింకో పేర్లుం ఉంటాయి! అమ్మ, నాన్నగారు అంతేగా! అదికూడ తెలియదు వాళ్ళకి. సరే మా సోనియాకి కూడ నా పేరు తెలియదు. తెలిసినా పేరుపెట్టి పిలవదు. దానికి మాట్లాడడమే రాదు. నేను బిస్కట్ తింటు న్నప్పుడు నాదగ్గర జాలిగా ని ''మ్యావ్'' అంటుంది. అదొక్కటే వచ్చును దానికి. ఇంకే మాటలే రాదు సోనియా అంటే పిల్లిపిల్ల దాని గురించి చెప్పనా ?

అది అసలు పుట్టువేళేదు మా యింటికి వచ్చింది ఒకరోజు అప్పటినుంచి మా యింట్లోనే ఉండిపోయింది ఆవేళ రాత్రి అన్నం తిన్నాక నేను కుర్చీలో కూర్చుని రేడియో తిప్పుతున్నాను. అది ఏమిటో పాడుతోంది దాంట్లోనుం లైటు వెలుగుతూంది ఓ ముల్లుంటుంది. అది అటూ యిటూ తిరుగుతూంటే బావుంటుంది దాన్నే నేను తిప్పుతున్నాను. నాన్నగారు పేపరు చదువు కుంటున్నారు. అమ్మ పడుకుని పుస్తకం చదువు కుంటోంది. అమ్మ ఎప్పుడూ అంతే! పుస్తకంలో బొమ్మలు లేకపోయినా చదివేస్తుంది సరే అప్పు డేమో నాన్నగారు ''ఏమిట్రా ఆ వెధవని''

22—వ పేజీ చూడండి

